మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 260
పేజీలు : 3

శనివారం
18.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## హర్మూజ్ జలసంధిని తెరిచిన ఇరాన్

- అన్ని వాణిజ్య నౌకలు రాకపోకలు

**టి మీడియా, ఏప్రిల్ 13, ఢిల్లీ బ్యూరో :**
ప్రపంచానికి ఇరాన్ శుభవార్త చెప్పింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ వెల్లడించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఎక్స్ వేదికగా వెల్లడించారు. కాల్పుల విరమణ గడువు ముగిసేదాకా అన్ని వాణిజ్య నౌకలు హర్మూజ్ మీదుగా రాకపోకలు సాగించొచ్చని ఆయన వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణకు అనుగుణంగా, ఇరాన్‌కు చెందిన పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో నౌకల కోసం హర్మూజ్ మార్గం తెరిచే ఉంటుందన్నారు. కాల్పుల విరమణ గడువు ముగిసే వరకు అన్ని వాణిజ్య నౌకల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదని ఇరాన్ విదేశాంగ మంత్రి తేల్చి చెప్పారు.

# వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు



## ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ

**టి మీడియా, ఏప్రిల్ 13, ఢిల్లీ బ్యూరో :** దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై శుక్రవారం సుదీర్ఘ చర్చలు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. డీలిమిటేషన్ బిల్లులకు సాధారణ మెజారిటీయే అవసరమైనందున అవి సులభంగానే ఆమోదం పొందే అవకాశముంది. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ కావాల్సి ఉంటుంది. దీనిపైనే ఉత్కంఠ నెలకొంది.లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం ఉదయం 11.30 గంటలకు ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు ప్రకటించింది.లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవటంపై సమాజ్? వాదీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ స్పందించారు. "మా బాధ్యత మేం నెరవేర్చాం. ప్రభుత్వం చేసిన ప్రయత్నం లోపించింది. మేం మహిళా రిజర్వేషన్లకు అనుకూలంగా ఉన్నాం. మహిళలకు రిజర్వేషన్లు, భద్రత, గౌరవం, ప్రాతినిధ్యం లభించాలని కోరుకుంటున్నాం. ప్రజాస్వామ్యంలో వారికి తగిన భాగస్వామ్యం ఉండాలనే పక్షంలో ఉన్నాం. విపక్షాలు మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించలేదు. కానీ మహిళల అధికారాలను హరించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా విపక్షం గీసిన లక్ష్మణరేఖను అధికారపక్షం దాటలేకపోయింది" అని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ అన్నారు.

### బిల్లు వీగిపోవటంతో ఎన్డీయే ఎంపీలు ఆందోళన

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవటంతో ఎన్డీయే ఎంపీలు ఆందోళనకు దిగారు. మహిళా ఎంపీలు పార్లమెంటు వెలుపల నిరసన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లకు అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఎన్డీయే ఎంపీలు నినాదాలు చేశారు.

### తమిళనాడుకు వ్యతిరేకంగా వచ్చిన బిల్లు వీగిపోయింది: స్టాలిన్

లోక్?సభలో బిల్లు వీగిపోవడంపై డీఎంకే అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్పందించారు. తమిళనాడుకు వ్యతిరేకంగా వచ్చిన బిల్లు వీగిపోయిందన్నారు. ఈ విజయం కేవలం ట్రైలర్ మాత్రమేనని అభిప్రాయపడ్డారు.

### ప్రస్తుతం ప్రవేశపెట్టిన బిల్లు ముమ్మాటికీ మహిళా బిల్లు కాదు: రాహుల్‌గాంధీ

మహిళా రిజర్వేషన్ల అమలుకు ఉద్దేశించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన అనంతరం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదన్నారు. మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌ను ముడిపెట్టారని, ప్రస్తుతం ప్రవేశపెట్టిన బిల్లు ముమ్మాటికి మహిళా బిల్లు కాదని తెలిపారు. "ఇది రాజ్యాంగంపై జరిగిన దాడి. దీనిని మేం ఓడించాం. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. మేం చాలా స్పష్టంగా చెప్పాం ఇది మహిళా బిల్లు కాదు. ఇది భారతదేశ రాజకీయ నిర్మాణాన్ని, ఎలక్టోరల్ స్ట్రక్చర్‌ను మార్చేందుకు చేస్తున్న ప్రయత్నం. దీనిని మేం అడ్డుకున్నాం. నేను ప్రధానమంత్రికి ఇప్పుడే చెబుతున్నా మీకు నిజంగా మహిళా బిల్లు కావాలంటే, 2023 నాటి మహిళా బిల్లును బయటకు తీయండి. దానిని ఈరోజు నుంచే అమలు చేయండి. ప్రతిపక్షం అంతా మీకు వంద శాతం మద్దతు ఇస్తుంది. ఆ మహిళా బిల్లును మేం వెంటనే అమలయ్యేలా చూస్తాం." అని రాహుల్ గాంధీ అన్నారు.

### బిల్లును పెట్టడాన్ని వ్యతిరేకించాం: ప్రియాంకాగాంధీ

లోక్?సభ వాయిదా పడిన అనంతరం కాంగ్రెస్ నేత ప్రియాంకా? గాంధీ మాట్లాడారు. ఈ పద్ధతిలో మహిళా బిల్లు పెట్టేందుకు మేం వ్యతిరేకించామని చెప్పారు. పాత జనాభా లెక్కలతో బిల్లు ఆమోదయోగ్యం కాదన్నారు. "ఇది



మహిళ రిజర్వేషన్ల గురించి కాదు దేశ ప్రజాస్వామ్యం, సమగ్రతకు సంబంధించిన విషయం. నియోజకవర్గాల పునర్విభజనను మహిళా రిజర్వేషన్లతో ముడిపెట్టడానికి మేము ఎప్పటికీ అంగీకరించబోం. ఎందుకంటే ఇది పాత జనాభా (2011 జనాభా లెక్కలు) గణన ఆధారంగా జరుగుతుంది. అందులో ఓబీసీలు కూడా భాగం కాదు. అందుకే ఈ బిల్లు పాస్ అవ్వడం అసాధ్యం. నా ఉద్దేశంలో ఇది మన దేశ ప్రజాస్వామ్యానికి, సమగ్రతకు దక్కిన గొప్ప విజయం." అని ప్రియాంకా గాంధీ అన్నారు.

### బిల్లులు వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించిన కిరణ్‌రిజిజు

రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయినందున మిగతా 2 బిల్లులనూ వెనక్కి తీసుకుంది కేంద్రం. ఈ మేరకు రెండు బిల్లులనూ వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. అనంతరం లోక్‌సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు.మహిళా రిజర్వేషన్ల అమలుకు ఉద్దేశించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. ఈ బిల్లు ఆమోదానికి 360మంది సభ్యుల మద్దతు అవసరం కాగా అనుకూలంగా 298 మంది వ్యతిరేకంగా 230 ఓట్లు పడ్డాయి. మొత్తం 528 మంది సభ్యులు ఓటేశారు.

### గంట సమయం ఇస్తే సవరణలు చేసుకుని వస్తాం : అమిత్ షా

"1972లో ఇందిరా ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. డీలిమిటేషన్ తర్వాత 50 శాతం స్థానాలు పెరుగుతాయి. ఇన్నాళ్లపాటు సీట్ల సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే. ఈ బిల్లు వల్ల దేశంలో 50 శాతం ఉన్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కుతున్నాయి. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలి. మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ సమయం వృథా చేయకండి. డీలిమిటేషన్ తర్వాత తమిళనాడులో మహిళలకు 20 సీట్లు దక్కుతాయి. 2021లో కరోనా వల్ల జనగణన చేయలేకపోయాం. దేశంలోని కులాలను లెక్కించాలని డిమాండ్ చేశారు. 140 కోట్ల జనాభాకు స్పష్టం చేస్తున్నాం, ఈ ఏడాది జనగణన పూర్తవుతుంది. ఇప్పటికే జనగణన ప్రారంభమైంది. ఉత్తరాదికి ఎంత అధికారం వస్తుందో, దక్షిణాదికి అంతే వస్తుంది.ఉత్తరాది, దక్షిణాది అంటూ ఎందుకంటున్నారు, దేశమంతా ఒకటే. ఆ ప్రాంతం, ఈ ప్రాంతం, అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. గట్టిగా చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు. ప్రస్తుతం దక్షిణాది 5 రాష్ట్రాల్లో 129 సీట్లు ఉన్నాయి. అవి 195 అవుతాయి. దక్షిణాదిలో సీట్ల సంఖ్య 23.7 శాతం ఉంది. పెంచాక కూడా అంతే ఉంటుంది. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకుని వస్తాం. అప్పుడు బిల్లుకు మద్దతిస్తారేమో వేణుగోపాల్‌ను చెప్పమనండి. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50 శాతం పెంచుతారా? అని అడిగిన వేణుగోపాల్. 50 శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సభను గంటసేపు వాయిదా వేస్తే బిల్లులో సవరణ చేసి సభ్యులకు కాపీలు ఇస్తాం." అమిత్ షా పేర్కొన్నారు.

## 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి

- కేంద్రానికి సీఎం విజ్ఞప్తి



**టి మీడియా, ఏప్రిల్ 13, ఢిల్లీ బ్యూరో :**
యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దిల్లీలో కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన రాష్ట్ర బృందం తెలంగాణకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని కోరింది. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాను పాఠశాలలు, వసతిగృహాలకు పునరుద్ధరించాలని కోరింది.

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ

రాష్ట్రంలో యాసంగి పంట రానున్న నేపథ్యంలో సేకరణ, మార్కెటింగ్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌తో కలిసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. యాసంగిలో వచ్చే ధాన్యం బాయిల్డ్ రైస్‌కు అనుకూలమని ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి ఉత్తమ్ తెలిపారు. గత ఆరు సీజన్ల కస్టమ్ మిల్లింగ్ రైస్ గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమౌతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందన్న మంత్రి ఉత్తమ్ 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని గుర్తు చేశారు.

### వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ టాప్?

2014 --15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన దాదాపు 14 వందల 69 కోట్ల బకాయిలను విడుదల చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందన్న సీఎం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ కేంద్రం ప్రవేశపెట్టిన ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ సరఫరాను ఇటీవల నిలిపివేశారన్న సీఎం దానిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనకు కేంద్రమంత్రి సూత్రప్రాయ ఆమోదం తెలిపారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

### రైతుల అకౌంట్‌లో నగదు జమ

ఈ రబీ సీజన్?లో 90 లక్షల మెట్రిక్? టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయనున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో కనీసమద్దతు ధరకు (ఎంఎస్?పీ) తగ్గట్టు వారి బ్యాంక్? అకౌంట్?లో నగదును జమ చేయనున్నామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణకు సంబంధించిన 30 లక్షల మెట్రిక్? టన్నుల బాయిల్డ్?రైస్?ను కేంద్ర ప్రభుత్వం ఎఫ్?సీఐ ద్వారా తీసుకోవాలని తాము కేంద్ర మంత్రిని కోరినట్లు వివరించారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకుల్లో జాగృతి ముందంజ

2లో..

## తేజస్వీ వ్యాఖ్యలపై ఆందోళనలు

### క్షమాపణ చెప్పాలని పార్లమెంట్‌లో డిమాండ్

**టీ మీడియా, ఏప్రిల్ 17, ఢిల్లీ బ్యూరో :**
పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆందోళనకు దిగారు. ఆయనకు వ్యతిరేకంగా ఎంపీలంతా కలిసికట్టుగా నినాదాలు చేశారు. ఆయన కచ్చితంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో గొప్ప తెలంగాణ ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు గట్టిగా నినాదాలు చేశారు.తొలగిస్తామని స్పీకర్ హామీ : అనంతరం లోక్‌సభలో తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్‌ను కలిశారు. ఆయన గురువారం లోక్?సభలో చేసి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రికార్డులు పరిశీలించి తొలగిస్తామని తమకు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ ఎంపీలు తెలిపారు.





**బీజేపీ ఆఫీస్‌ను ముట్టడించిన బీఆర్ఎస్వీ**
మరోవైపు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను బీజేపీ ఖండించకపోవడాన్ని బీఆర్?ఎస్ నేతలు తప్పుపట్టారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయాన్ని బీఆర్ఎస్వీ నేతలు ముట్టడించారు. తేజస్వి వ్యాఖ్యలకు నిరసనగా ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. తేజస్వి వెంటనే తెలంగాణ ప్ర జ ల కు
క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో బీజేవైఎం కార్యకర్తలు రావడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో బీఆర్ఎస్వీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు.కిషన్? రెడ్డి స్పీకర్?ను ఒప్పించాలి : తెలంగాణను అవమాన పరిచేటట్లు నిన్న తేజస్వీ సూర్య పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలిగించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకుని స్పీకర్‌ను ఒప్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. తాను ఇప్పటికే స్పీకర్‌కు లేఖ కూడా రాశానని పేర్కొన్న ఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలిగించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా తేజస్వీ సూర్యకు సూచించాలని కోరారు.తేజస్వీపై చర్యలు తీసుకోవాలి : పదే పదే బీజేపీ అధిష్ఠానం తెలంగాణపై వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తోందని ఆచార్య కోదండరామ్ అన్నారు. తేజస్వీ సూర్యపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. నిన్న లోక్‌సభలో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగించాలని అన్నారు. జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేస్తామంటున్నారని 2011 జనాభా లెక్కల ప్రకారం చేస్తారో లేదా ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.భారతీయ జనతా పార్టీ, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పలువురు కాంగ్రెస్ నేతలు లోక్‌భవన్ ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం తలెత్తింది. తెలంగాణ ఏర్పాటును కించపరిచేలా ఎంపీ తేజస్వీ సూర్య మాట్లాడారని ఆయన సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లోక్‌భవన్ వద్ద ఆందోళనకు దిగారు.

## రాజధాని పరిధిలో పురుషుల కంటే మహిళలే ఎక్కువ

### లింగ నిష్పత్తిలో రంగారెడ్డి జిల్లాదే అగ్రస్థానం

**టి మీడియా, ఏప్రిల్ 13, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో నగర, పట్టణ జనాభాలో లింగ నిష్పత్తి చాలా ముందంజలో ఉంది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఆధారంగా తాజాగా విడుదలైన తెలంగాణ అర్బన్ డెమోగ్రాఫిక్ టేబుల్స్ (2024) గణాంకాల ప్రకారం రాజధాని పరిధిలోని జిల్లాల్లో పురుషుల కంటే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండటం ఇక్కడ విశేషం. జీహెచ్ఎంసీ, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో సామాజిక వర్గాల వారీగా లింగ నిష్పత్తిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు, ప్రజల్లో అవగాహన, మారుతున్న సామాజిక దృక్పథానికి ఈ ఫలితాలే నిదర్శనమని నిపుణులు పేర్కొంటున్నారు.

**జీహెచ్ఎంసీలో**
జీహెచ్ఎంసీ పరిధిలో లింగనిష్పత్తి 1078గా ఉంది. అంటే ఇక్కడ ప్రతి 1000 మంది పురుషులకు 1078 మహిళలు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా బీసీ-ఏలో (1090), బీసీ-ఈ (1087), ఓసీల్లో (1108) వర్గాల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా బలంగా ఉంది. ముస్లిం మైనారిటీలు(బీసీ-ఈ)లో లింగ నిష్పత్తి 1087గా ఉంది. బీసీ-సి(962) వర్గాల్లో మాత్రం పురుషులతో పోలిస్తే మహిళల జనాభా తక్కువగా ఉంది.




**రంగారెడ్డి జిల్లా**
రంగారెడ్డి జిల్లాలో 1095 లింగ నిష్పత్తితో తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిచింది.
ఓసీల్లో 1145తో పురుషుల కంటే మహిళల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. రాష్ట్రంలోనే ఇది అత్యధికం.
ఎస్టీల్లో లింగ నిష్పత్తి 1137గా నమోదైంది. బీసీ-సి సామాజిక వర్గంలో 1008గా లింగ నిష్పత్తి ఉంది.

**మేడ్చల్-మల్కాజిగిరిలో..**
మేడ్చల్ జిల్లాలో సగటు లింగ నిష్పత్తి 1066గా ఉంది.
ఈ జిల్లాల్లో ఎస్టీ సామాజిక వర్గంలో 1088, ఓసీల్లో 1097, బీసీల్లో 1053

మిగతా 3లో..

# రాష్ట్ర స్థాయి ర్యాంకుల్లో జాగృతి ముందంజ

- ఫలితం ఏదైనా ప్రాధాన్యత గెలుపే ముఖ్యం
- పలువురు ప్రముఖులచే విద్యార్థులకు సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**

ఐపిఈ 2026 ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోని జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో × బైపిసి లో ఉజ్మా హజారా 438/440 మార్కులతో 2వ ర్యాంకును, అదే విధంగా ×× బైపిసి లో హెచ్.అనుష్ణ 994/1000 మార్కులతో ఉమ్మడి జిల్లా మొదటీ ర్యాంకును సాధించి మరొకసారి వనపర్తిలో ప్రతిభ చాటారు. సాధారణ విద్యార్థులతో ఉత్తమ ర్యాంకులను సాధిస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను పలువురు అభినందించారు. అదే విధంగా జేఈఈ మెయిన్-2026 సెక్షన్-× ఫలితాలలో సిహెచ్.అర్జున్ 91.69 పర్సంటైల్ తో జిల్లాలో అగ్రగామిగా నిలవడం జరిగింది అని కొనియాడారు. జిల్లాలో ఇంటర్ విద్యలో ఐపిఈ మార్కులతో పాటు జేఈఈ, నీట్, ఎంసెట్ లలో కూడా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జాగృతి కళాశాల నిలిచింది. జాగృతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్ యజమాన్య సభ్యులు భాస్కర్ , శ్యామ్ కుమార్ , సత్యనారాయణ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 2026 మొదటి సంవత్సరం తృతీయ సంవత్సరం ఫలితాల్లో జాగృతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడమే కాక అన్ని గ్రూపుల్లో విజయకేతనం ఎగరవేసినట్లు యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు గుర్తు చేశారు. అద్భుత ఫలితాలు సాధిస్తూ కళాశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చారని అంతేకాక జాగృతి కళాశాల వనవర్తిలో ప్రతిభ చూపిస్తూ జాగృతి కళాశాల వసపర్తికి ఈ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ప్రత్యేక పేరు ప్రతిష్ఠలు ఉపాధ్యాయ బృందానికి అధ్యాపకులకు పేరు తీసుకు రావడం పట్ల జాగృతి కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల యజమాన్యం అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి జూనియర్ కళాశాల







విద్యార్థులు సాధించిన ఫలితాలు ఆసాధ్యం కాదు సుసాధ్యంగా చేశారని పేర్కొన్నారు. 2026 మొదటి సంవత్సరం తృతీయ సంవత్సరం ఫలితాల్లో జాగృతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడమే కాక అన్ని గ్రూపుల్లో విజయకేతనం ఎగరవేసినట్లు యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు గుర్తు చేశారు. యాజమాన్యం, ప్రిన్సిపల్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో గత 26 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన జాగృతి జూనియర్ కళాశాలలో వరుసగా ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక జూనియర్ కళాశాలలో జాగృతి కళాశాల రాష్ట్రంలో మొట్టమొదటి కళాశాలగా పేరు ప్రతిష్టలు పొందిందని ఈ సందర్భంగా వెల్లడించారు. యజమాన్యం నిరంతరం విద్యార్థుల సంక్షేమం కోసం బడుగు బలహీనవర్గాల విద్యార్థుల కోసం పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం వర్గాలు లేకుండా వర్గ




విభేదాలు రేకుండా విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా వనపర్తి జాగృతి కళాశాల రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని చెప్పడంలో సందేహం లేదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందిస్తూ తక్కువ ఫీజులతో ఎక్కువ చదువు చెప్పిన ఘనత జాగృతి జూనియర్ కళాశాలకు దక్కింది. ఇప్పటికైనా వనపర్తి జిల్లాలో అనేక ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక కళాశాలగా జాగృతి జూనియర్ కళాశాల వనపర్తిలో ఉంది అన్న సంగతి ప్రజలు గుర్తుంచుకోవాలి. నాణ్యత నమ్మకమైన హాస్టల్ వసతి, ప్రత్యేక వసతులతో కూడిన అన్ని అంగుళాలతో కూడిన విద్యా బోధన అందిస్తున్న పనపర్తి జాగృతి జూనియర్ కళాశాలలో మీ భవిష్యత్తును గుర్తుపెట్టుకుని మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొకని కళాశాలలో తక్కువ ఫీజులతో ఎక్కువ విద్యా బోధన అందిస్తున్న కళాశాలను ప్రజలు చేసుకోవాలి.

**విద్యార్థులకు పలువురు ప్రాముఖ్యులచే సన్మానం**

ఉమ్మడి జిల్లా మొదటీ ర్యాంకును సాధించి మరొకసారి వనపర్తిలో ప్రతిభ చాటారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జాగృతి కళాశాలకు వచ్చి స్టేట్ ర్యాంకర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు. అదే విధంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి జాగృతి కళాశాలకు వచ్చి స్టేట్ ర్యాంకర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో , స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఈరోజు శాలువాతో సన్మానం చేశామని సంబరపడి ఇంతటితో మీ చదువు ఆపకుండా ఇంకా ఉన్నతమైన చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని విద్యార్థులను చిన్నారెడ్డి కోరారు. రాష్ట్రస్థాయి అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని, విద్యార్థులకు ఐక్యవేదిక సన్మానం సందర్భంగా అధ్యక్షుడు డా”సతీష్ యాదవ్ మాట్లాడుతూ తెలివి ఏ ఒక్కరి సొత్తు కాదని మీరు ఫోన్లు పక్కన పెట్టండి, సినిమాల మత్తు వదలండి. మిగతా మత్తులను పక్కన పెడితే మీరందరూ ఉత్తీర్ణులు అవుతారని, మీకు కూడా ఇలాంటి మార్కులు వస్తాయని, జాగృతి కాలేజీలో రాష్ట్రస్థాయి మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం చేస్తూ చెప్పడం జరిగింది.

## వరుస సన్మానాలతో హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఇటు ఉపాధ్యాయ బృందం కళాశాల యాజమాన్యం, రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా. సతీష్ యాదవ్ విద్యార్థులను కళాశాల దగ్గరకు వచ్చి సన్మానం చేయడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మానాలతో జీవితంలో ఏదైనా సాధించే దిశగా ప్రయాణించాలనే సంకల్పం వారిలో దృఢంగా ఏర్పడింది. ఈ సన్మానాలతో ఇంతటితో చదువు ఆపకుండా జీవితంలో ఏదైనా సాధించే దిశగా అడుగులు వేయాలని చిన్నారెడ్డి చెప్పిన మాటలు వారిలో వారి మదిలో మెదిలాయి. జీవితంలో ఏదైనా సాధించాలనే ఉద్దేశాన్ని కలిగించాయి. ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తామని కొందరు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**టీ మీడియా, ఏప్రిల్ 17,టేక్మాల్:**

రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరంపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వినీత్ కుమార్ సూచించారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామ పంచాయతీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను ఆమె వెల్లడించారు. ఏ-గ్రేడ్ ధాన్యం,క్వింటాల్‌కు రూ. 2,389సాధారణంగా రకం క్వింటాల్‌కు రూ. 2,369 సన్న రకం వీటికి అదనంగా రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుంది. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరిచి, తగినంతగా ఎండబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా నాణ్యత ప్రమాణాల ప్రకారం మద్దతు ధర పొందవచ్చని ఆమె కోరారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతులు తప్పనిసరిగా పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్, మరియు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, ఉప సర్పంచ్ కుమ్మరి నాగరాజు, ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి, పీఏసీఎస్ సీఈవోలు వేణుగోపాల్, సాయిలు, నాయకులు కిషన్ రెడ్డి, మాణయ్య, వార్డు సభ్యులు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ పరీక్షను రద్దు చేసిన కాళోజీ హెల్త్ యూనివర్సిటీ

**టీ మీడియా, ఏప్రిల్ 17, వరంగల్ :**

ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ జనరల్ సర్జరీ పేపర్-1 పరీక్షను రద్దు చేస్తున్నట్లు వరంగల్‌లోని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ వై.మల్లేశ్వర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ 2026 ఫిబ్రవరి 9వ తేదీన వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా ఏప్రిల్ 15వ తేదీన నిర్వహించిన ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ పేపర్-1లో సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. దీని కారణంగా పరీక్షను రద్దు చేశామని, తిరిగి అదే పరీక్షను 2026 ఏప్రిల్ 27వ తేదీన యదావిథిగా అవే పరీక్షా కేంద్రాల్లో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ పేపర్-1 జనరల్ సర్జరీ పరీక్షను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అయితే యూనివర్సిటీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. సాంకేతిక సమస్య కారణంగా పేపర్-2 సిలబస్‌కు సంబంధించిన ప్రశ్నలు పేపర్-1లో రావడం అధికారులు తప్పిదమే కారణమైనపుడు అందుకు సరైన మార్కులను జోడించడం ద్వారా సమస్యను పరిష్కరిస్తే సరిపోతుందంటున్నారు.




# జర్నలిస్టులకు తప్పని ఆక్రిడేషన్ కార్డుల తిప్పలు

- కమిటీలు అంటూ కాలయాపన
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా సతీష్ యాదవ్

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లాలో జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లు ఇవ్వకుండా, అక్విడేషన్ కార్డు ఇవ్వకుండా పత్రికా,మీడియా విలేకరులను తిప్పుకుంటున్న అధికారులు. జర్నలిస్టులకు తప్పని అగచాట్లు గత ప్రభుత్వంలో విలేకరులకు ఇచ్చిన గృహ నిర్మాణ ప్లాట్లను తొలగించిన ఇప్పటి ప్రభుత్వం ఇప్పుడేమో అక్విడేషన్ కమిటీలు అంటూ కాలయాపన. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్విడేషన్ కార్డు ఇవ్వాల్సిందే. అర్హులందరికీ ప్లాట్లు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాల్సిందే అని డా, సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చిన్నచిన్న తప్పులతో విలేకరులకు ప్లాట్లు కేటాయించారు. అందులో కొన్ని తప్పులు ఉండడంతో అవి సరి చేయకుండా మొత్తంగా ప్లాట్లు పీకేశారు. దానివల్ల రెండున్నర సంవత్సరాలు వర్కింగ్ జర్నలిస్టులందరూ ఇల్లు లేకుండా, నిలువ నీడ లేకుండా కష్టపడుతున్నారని, వారీ డిమాండ్లు నెరవేర్చకుండానే, ఇప్పుడు మళ్లీ అక్విడేషన్ కమిటీ అని విలేకరుల మధ్య చిచ్చు పెడుతున్నారు. అన్ని జిల్లాల్లో మాదిరిగానే వనపర్తి లో కూడా గతంలో ఇచ్చిన మాదిరీగానే వర్కింగ్ జర్నలిస్టులందరికీ, అక్రిడేషన్ కార్డు కేటాయిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కానీ ప్లాట్ కేటాయించి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అధికారులు ప్రజాప్రతినిధులు విభజించి పాలించే మనస్తత్వం వీడి అందరినీ ఒకేలా చూస్తే ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని తెలియజేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**టీ మీడియా, ఏప్రిల్, 17, టేక్మాల్:**

రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరంపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వినీత్ కుమార్ సూచించారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామ పంచాయతీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను ఆమె వెల్లడించారు. ఏ-గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ. 2,389సాధారణంగా రకం క్వింటాల్‌కు రూ. 2,369 సన్న రకం వీటికి అదనంగా రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుంది. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరిచి, తగినంతగా ఎండబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా నాణ్యత ప్రమాణాల ప్రకారం మద్దతు ధర పొందవచ్చని ఆమె కోరారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతులు తప్పనిసరిగా పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్, మరియు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, ఉప సర్పంచ్ నాగరాజు, ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి, పీఏసీఎస్ సీఈవోలు వేణుగోపాల్, సాయిలు, నాయకులు కిషన్ రెడ్డి, మాణయ్య, వార్డు సభ్యులు కిష్టయ్య, కేశయ్య, పద్మ వెంకటేశం విట్టల్, కొమురయ్య నాగేష్ పెంటయ్య, ధారా గౌడ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## అక్షరాభ్యాసం, అన్నప్రాసన

**టీ మీడియా, ఏప్రిల్ 17, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి కుర్మపల్లి లోని అంగన్వాడీ కేంద్రం వద్ద జాతీయ పోషణ పక్షం ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించడం జరిగింది. పుర చైర్మన్ గోడిశెల సంధ్యారాణి రాజారమేష్,10వ వార్డు కౌన్సిలర్ వినంక శ్రీనివాస్ పాల్గొని పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బాలింతలకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవాలని చెప్పడం జరిగింది. అంగన్వాడీ కేంద్రం అనగానే చిన్నపిల్లలకు చదువు చెప్పే సెంటర్ లాగే భావిస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలనె ఆలోచన అద్భుతం. సమతుల్య ఆహారం పిల్లలుకు శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు దొడ్డి శ్యామ్, ఆకిరెడ్డి రవీందర్,బండ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కె.సంధ్యారాణి, అంగన్వాడి సిబ్బంది ,గర్భిణీలు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పడకేసిన 99 రోజుల ప్రణాళిక

- రోడ్డుల పైన నీరు,చెత్త,పైపుల లీకేజీలు

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రణాళికలో గ్రామాలలో పారిశుద్ధ్యం తాగునీటి సమస్యలు రోడ్డుల పరిశుభ్రత అని అనేకమైన కార్యక్రమాలు చేయాలని చెప్పి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వం నిర్ణయం మాత్రమే తీసుకున్నది గ్రామస్థాయిలో అధికారులు మాత్రం దాని పాటించడం లేదు. ఘనపూర్ మండల్ ఆగారం గ్రామంలో రోడ్డుల పైన నీరు, చెత్త,పైపుల లీకేజీలు పారిశుద్ధ్యమనేటువంటిదే నిర్వహించడం లేదు. ఇక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా రోడ్డుపైన డ్రైనేజీ వాటర్ తాగునీటి వాటర్ ఒకే దగ్గర కలుషితమై ప్రజల ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నది. అయిన కూడా గ్రామస్థాయి అధికారులు వీటివైనా చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలకు అవగాహన కల్పించడం లేదు. ఎన్నిసార్లు ప్రజలు మొరపెట్టుకున్నా స్పందించని అధికారులు మరి 99 రోజుల్లో ప్రణాళికలో ఆగారం గ్రామమైనటువంటి ఆగారం ఉందా లేదా ఎందుకు గ్రామ స్థాయిలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం లేదు ప్రజల పైన కోపమా లేక కాంగ్రెస్ ప్రభుత్వం పైన కోపమా ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం మంచిగానే నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆగారంగ్రామం పారిశుద్ధ్యంలో అభివృద్ధి చేయకపోవడం బాధ అనిపిస్తా ఉన్నది .15 నుండి 20 రోజుల నుంచి ఇదే విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంది అని ప్రజలు చెప్తా ఉన్నారు. పారిశుద్ధ్యం చేయించనటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలని చెప్పి ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని, జిల్లా జాయింట్ కలెక్టర్ ని, జిల్లా డిఎల్పిఓ,డిపిఓ ని, మండల్ ఎంపీడీవో, ఎంపీవోనికు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## తెలంగాణలో అత్యధిక జనాభా మాదిగలదే

- జనాభాకను గుణంగా వాటాను కేటాయించాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**


ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసింది అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మ శ్రీ మందకృష్ణ అనేక సార్లు చెప్పాడు రాష్ట్రంలో అత్యధిక జనాభా మాదిగలదే అని గురువారం ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదికలో అదే రుజువైంది. ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసింది. మాదిగల జనాభా కనుగూనంగా 10 నుండి 11 శాతం రిజర్వేషన్ల వాటా దక్కాలని మందకృష్ణ మాదిగ మొదటి నుండి డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కలతో మాదిగలకు వర్గీకరణలో అన్యాయం జరిగిన విషయం స్పష్టమైంది. తక్షణమే మాదిగలకు రిజర్వేషన్ల వాటా పెంచాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ వర్గీకరణలో మాదిగలకు న్యాయం చేయాలని మొదటినుండి ఉద్యమిస్తుంటేఊ మాదిగ జాతిలోనే మేధావులమని చెప్పుకుంటున్న కొంతమంది ద్రోహులు మాకు తొమ్మిది శాతం సక్రమమే అని సమర్థించారు ఇప్పుడు జాతికి ఏం సమాధానం చెప్తారు. మాదిగ జాతిలో మేధావులమని చెప్పుకునే నైతిక అర్హత జాతి ద్రోహులకు లేదు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు శాసనమండలిలో ఒక్కరు కూడా ప్రాతినిధ్యం లేకుండా, తెలంగాణ రాష్ట్రం నుండి లోక్ సభలో, రాజ్యసభలో మాదిగల ప్రాతినిధ్యం లేకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మాదిగల జనాభా దామాషా ప్రకారం రాజకీయ, విద్య, ఉద్యోగ,సంక్షేమ రంగాలు అదేవిధంగా నామినేటెడ్ పోస్టుల కేటాయింపుల్లో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం నియమించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల ఉన్నతస్థాయి కమిటీలో సభ్యుడిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి అవకాశం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు మొత్తం 26 మంది ఉన్న ఈ ఉన్నత స్థాయి కమిటీలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి అవకాశం రావడం ఇది మందకృష్ణ మాదిగ త్యాగానికి దక్కిన గౌరవం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ పానగల్ మండల అధ్యక్షులు పేరుమళ్ళ రామకృష్ణ మాదిగ సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## జన గణనకు ఎక్కుమరేటర్లకు శిక్షణ

**టీ మీడియా, ఏప్రిల్ 17 ,ఆత్మకూరు:**

జన గణన 2027 కార్యక్రమానికి ఆత్మకూరు మండలంలోని జెడ్పి బాయ్స్ హై స్కూల్ లో ఏక్యుమరేటర్లకు 18వ తేదీ నుండి 20 తేదీ వరకు మూడు రోజులపాటు జరుగు శిక్షణ తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తహసిల్దార్ జెకే మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా చెప్పి బాయ్స్ హై స్కూల్ ను సందర్శించిన తాసిల్దార్ కేకే మోహన్ ఎంపీడీవో శ్రీపాద, ఎంపీ ఓ ఎస్ బ్రహ్మయ్య తోపాటు స్కూల్ సందర్శించి తరగతి గదులని పరిశీలించారు. హెడ్మాస్టర్ బాలస్వామి తో మాట్లాడి ఒక గదిని ఒక రోజులో పాటు కేటాయించాలని, ఈ కార్యక్రమానికి ఇద్దరు అధికారులు ఇస్తున్నట్టు తెలిపారు.





## దివ్యాంగులకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు

- ఎన్పిఆర్డి ఇండియా జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ డిమాండ్

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**

దేశంలో త్వరలో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో దివ్యాంగులకు చట్టసభల్లో (ఎంపి ఒ ఎమ్మెల్యే స్థానాల్లో) 5 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఎన్పిఆర్డి ఇండియా జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీ యాదవ భవన్‌లో నిర్వహించిన లక్ష మంది దివ్యాంగుల “ఆత్మగౌరవ బహిరంగ సభ” భారీ సన్నాహక సదస్సుకు సదస్సుకు జిల్లా అధ్యక్షులు చింతకుంట మధు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగాతుడుం రాజేందర్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, రాజకీయ నిర్ణయాధికారంలోభాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. రాజకీయ వాటా ఖచ్చింతంగా ఇవ్వాలని, కొత్త నియోజకవర్గాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్పిఆర్డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరిలు మాట్లాడుతూ శారీరక దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలురాక అరిగోస పడుతున్నారని ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శారీరక దివ్యాంగులకు ‘మొదటి రోస్టర్ పాయింట్’ కేటాయించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వారికి రూ. 15,000, సాధారణ దివ్యాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 6,000 పెన్షన్‌ను తక్షణమే ఇవ్వాలని కోరారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రాజశేఖర్ , రాష్ట్ర నాయకులు కాసా ప్రవీణ్ లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటేలా త్వరలో జరగబోయే బహిరంగ సభను దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు టి మధుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్ సీనియర్ నాయకులు ఎం శ్రీనివాస్, విజయ్ , వెంకటయ్య కావాలి మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణవేణి, సుశీల , మహేశ్వరి, రామ్ లీ , గోవిందమ్మ, రాజు, రామకృష్ణ, శాంతమ్మలతో పాటు జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు పెద్దఎత్తున



తరలివచ్చారు.

## పిఆర్‌సి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**టీ మీడియా ,ఏప్రిల్ 17 ,ఆత్మకూరు:**

పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని మరియు ఇతర డిమాండ్ల సాధనకై టి జి ఈ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రశీ లోని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. టి జి ఎ సి లో తపస్ తో పాటు టి జి టి ఏ(తెలంగాణ తాసీల్దారుల అసోసియేషన్), ఎస్ జి టి యు, టి జి ఆర్ ఎస్ ఏ(తెలంగాణ స్టేట్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), జిపిఓ (గ్రామ పాలన ఆఫీసర్స్) పై సంఘ బాధ్యులు బి కృష్ణ జిల్లా అధ్యక్షుడు తపస్,ఉమాశంకర్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు తపస్,నాగరాజు ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి తపస్,తపస్ భాధ్యులైన వెంకటేశ్వర్ రెడ్డి,తపస్ వెంకటయ్య,శాంతన్న, జెకె మోహన్,శ్రీశైలం నాగేంద్ర ప్రసాద్ టైపిస్ట్,అచ్యుత రెడ్డి జూ ఆ.,రవి,బ్రహ్మయ్య చారి ,పరశురాములు జిపిఓ లు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డులో 'కమీషన్' దందా

- గోడలకే పరిమితమైన నిబంధనలు

**టి మిడియా ఏప్రిల్ 17, కర్నూలు :** వ్యవసాయ మార్కెట్‌కు ఓ రైతు 100 బస్తాల ఉల్లి దిగుబడులను అమ్మకానికి తీసుకొచ్చారు. ఆ బస్తాలను తూకం వేయగా మొత్తం 50 క్వింటాళ్లయింది. ఒక్కో క్వింటా రూ.700 చొప్పున ధర పలికింది. ఇలా ఆ రైతుకు రూ.35 వేలు నగదు వచ్చింది. కానీ మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం 4 శాతం కమీషన్ రూ.1,400 చెల్లించారు. అలాగే హమాలీల ఖర్చు అధికారికంగా రూ.15.12, అనధికారికంగా మరో రూ.10 కలిపి బస్తాకు మొత్తం రూ.25 లెక్కన రూ.2,500 ఛార్జీలను కమీషన్ ఏజెంట్‌కు చెల్లించారు. అంతేగాక తన నుంచి రూ.1000 పైగా అదనంగా వసూలు చేశారని రైతు వాపోయారు. ఇలా రోజూ కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో అన్నదాతలను నిలువు దోపిడీ చేస్తున్నారు. వాహనం నుంచి సరకు దింపినప్పటి నుంచి వ్యాపారి కొనుగోలు చేసి, తూకం పూర్తయ్యే వరకు అడుగడుగునా రైతు కష్టార్జితాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు.

### ఏటా రూ.4 కోట్ల మేర అక్రమ వసూళ్లు

ఒక్క కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లోనే రైతుల నుంచి ఇలా అదనపు ఛార్జీల పేరుతో ఏటా రూ.4 కోట్ల వరకు కమీషన్ ఏజెంట్లు అక్రమంగా వసూలు చేస్తూ కార్మికులకు లబ్ధి చేకూరుస్తున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ-నామ్ విధానంలో పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరగడం లేదు. కమీషన్ ఏజెంట్లు కేవలం తెల్ల కాగితాలపై బిల్లులు వేస్తున్నారు. ఇదే అదనుగా ఛార్జీల పేరుతో



రైతుల నుంచి అక్రమంగా దండుకుంటున్నారు. నిత్యం కమీషన్ ఏజెంట్లు ఇష్టానుసారం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా సరే, మార్కెట్ కమిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు, మార్కెట్ కమిటీ పాలకవర్గానికి తెలిసే ఈ దోపిడీ జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.

### గోడలకే పరిమితమైన నిబంధనలు

కర్నూలు వ్యవసాయ విపణిలో మార్కెట్ కమిటీ బైలా 35, రూల్ 73 ప్రకారం రైతులు ఒక బస్తా దిగుబడికి రూ.15.12 ఛార్జీ చెల్లించాలని నిబంధన ఉంది. ఈ మేరకు గోడలపై కూడా రాయించారు. ఇంతకంటే అధికంగా వసూలు చేస్తే మాత్రం రైతులు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అధికారులు రాయించారు. కానీ ఈ నిబంధనలు గోడలకే పరిమితమయ్యాయి.

### ఒక్కో బస్తాకు రూ.40 వరకు ఛార్జీలు

కర్నూలు మార్కెట్‌లో ఒక్కో కమీషన్ ఏజెంట్ ఒక్కో రకంగా రైతుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి మాత్రం ఒక బస్తాకు మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం రూ.15.12 మాత్రమే వసూలు చేయాలి. కొందరు కమీషన్ ఏజెంట్లు రూ.25, మరికొందరు రూ.30 చొప్పున దండుకుంటున్నారు. అంతేగాక మార్కెట్ మొత్తం మీద 15- 20 మంది కమీషన్ ఏజెంట్లు ఒక్కో బస్తాకు రూ.40 వరకు కూడా ఛార్జీలు వసూలు చేస్తుండటం గమనార్హం. గతేడాది మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరకుపై బస్తాకు రూ.15 చొప్పున అదనంగా వసూళ్లు చేయడం ద్వారా మొత్తం రూ.3.21 కోట్లు అక్రమంగా దండుకున్నారు.

### బస్తాల పరిమాణాన్ని తగ్గించి తూకాలు

మార్కెట్‌లో పంటను కొనుగోలు చేసిన వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు హమాలీలకు అనుకూలంగా బస్తాల పరిమాణాన్ని తగ్గించి తూకాలు వేయిస్తున్నారు. మార్కెట్‌లో వేరుసెనగకాయలను గతంలో 40 కిలోల బస్తాల చొప్పున కాటాలు వేసేవారు. కాలక్రమేణా 35 కిలోలకు తగ్గించారు. ప్రస్తుతం 30 కిలోల చొప్పున తూకాలు వేస్తున్నారు. ఇక ఉల్లిని కొందరు వ్యాపారులు 50 కిలోలు, మరికొందరు 45 కిలోల చొప్పున తూకాలు వేయించుకుంటున్నారు. ఏటా ఇలా బస్తాల పరిమాణాన్ని తగ్గించి తూకాలు వేయిస్తుండటం వల్ల బస్తాపై రూ.30 చొప్పున 2.10 లక్షల నుంచి 2.30 లక్షల అదనపు బస్తాలకు గాను రైతులపై రూ.75 లక్షల భారం పడుతోంది.






## విజేతలకు బహుమతి అందించిన సర్పంచ్

**టీ మీడియా ,ఏప్రిల్17, పెబ్బేరు :**

పెబ్బేరు మండలంలోని కంచిరాపల్లి గ్రామంలో కీర్తిశేషులు రాందేవ్ రెడ్డి స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజులుగా నిర్వహించడం జరిగింది ఇందులో దాదాపు 40 టీం లకు పాల్గొనడం జరిగింది అందులో ప్రతిభ కనబరిచి వనపర్తి వారియర్స్ కంచిరావుపల్లి జట్లు ఫైనల్ కు చేరాయి ఇరు జట్లు తలపడగా ఫైనల్ లో కంచిరాపల్లి జట్టుపై వనపర్తి జట్టు విజయం సాధించింది విజేతలకు రన్నర్స్ కు చీరలు ప్రైజ్ మనీ అందించడం జరిగింది విన్నర్స్ మొదటి బహుమతి 35వేల నగదు వనపర్తి జిల్లా శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి రెండవ బహుమతి 20 వేల రూపాయలు తెలంగాణ క్రీడ శాఖ మంత్రి శివసేన రెడ్డి దాతలుగా ముందుకు వచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా కంచిరాపల్లి గ్రామ సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యం రాజేష్ గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామ క్రీడాకారులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యశాల విజయవంతం

**టీ మీడియా ,ఏప్రిల్ 17 ,ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి కమ్యూనిటీ హాల్ లో నర్వ, అమరచింత మరియు ఆత్మకూర్ మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యశాల కార్యక్రమంలో పాల్గొని లోకల్ సమస్యలపైన, కార్య విస్తరణ పైన మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..దశాబ్దాల కాలంగా ఎంతమంది ఎమ్మెల్యేలు మారినా మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ పట్టణం రెవెన్యూ డివిజన్ ఎండమావిగానే మిగిలిపోయిందని,అమరచింత పట్టణంలో 60 వేల మంది రైతుల ఖాతాదారులతో బ్యాంకింగ్ వ్యవస్థ ఇబ్బందికరంగా మారిందని, నర్వ మండల కేంద్రంలో ఇంటర్మీడియేట్ కళాశాల కల్లలుగానే మిగిలిపోయిందని,ఈ సమస్యలన్నింటికి పరిస్కారం కావాలంటే రాబోయే రోజులల్లో బీజేపీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారన్నారు. అదేవిదంగా బీజేపీ పార్టీ భూత్ స్థాయి లెవల్లో ప్రతిఒక్క కార్యకర్త ఒక వీరసైనికుడి లాగా పనిచేయాలని, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యామా ప్రసాద్ ముఖర్జీ లాంటి మహోన్నత నాయకుల అడుగుజాడల్లో నడవాలని బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక అవ్వానిథులు రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు నాగూరావు నామాజీ , నారాయణపేట జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, మాజీ అధ్యక్షులు , పగడాకుల శ్రీనివాస్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి ,నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్సులు బలరాం రెడ్డి గారు, డోకుర్ తిరుపత్ రెడ్డి ఉపాధ్యక్షులు కర్నె స్వామి , మెర్వ రాజు, మూడు మండలాల అధ్యక్షులు కార్యదర్సులు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు, నూతన ఒగా గెలుపొందిన బీజేపీ కౌన్సిలర్లు, సర్పంచులు, భూత్ అధ్యక్షులు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు శిక్ష తప్పదు

- సీఐ రాంనర్సింహారెడ్డి హెచ్చరిక

**టి మీడియా,ఏప్రిల్ 17, ఎండపల్లి:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ పరిధిలో శుక్రవారం పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో,వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనదారులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ,మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు అమాయక బాటసారుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తనిఖీల్లో పట్టుబడిన వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు, వాహనాలను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని,ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన పేపర్లు ఉండాలని, హెల్మెట్ ధరించాలని మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రుల మీద కేసులు నమోదు అవుతాయాని, పోలీసుల తనిఖీలకు సహకరించాలని కోరారు. రహదారి భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లుపై పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ

- మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**



మూడు దశాబ్దాలుగా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించే విషయంలో కాంగ్రెస్ రాజకీయాలను ఎండగడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో నారీ శక్తివందన్ అధినియమ్ పేరుతో ఈనెల 16,17, 18 తేదీలలో ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో మహిళా రిజర్వేషన్ 33% బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో నిన్న ఏప్రిల్ 16 న కళాశాల విద్యార్థినిలు మహిళల సంతకాల సేకరణ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మాట్లాడుతూ మహిళా బిల్లు పార్లమెంటు ఉభయ సభలలో ఎలాంటి ఆటంకం లేకుండా ఆమోదం పొందాలని ఈ రోజు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 18 శనివారం రోజు విద్యార్థినులు మహిళలతో సంయుక్తంగా పెద్ద ఎత్తున 33%మహిళా రిజర్వేషన్ బిల్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం చారిత్రాత్మక మహిళా బిల్లు ద్వారా 2029లో శాసనసభ పార్లమెంటులో 33%రిజర్వేషన్ ద్వారా చట్టసభలలో మహిళలకు అవకాశం కల్పిస్తూ మహిళా సాధికారతకు అంకురార్పణ వేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ,బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్,సుమిత్రమ్మ, బిజెపి జిల్లా కార్యదర్శి సరోజ నారీ శక్తివందన్ అధినియమ్, జిల్లా కమిటీ సభ్యులు కవిత, స్వాతి రెడ్డి,కొమ్ము శ్రీనివాసులు, నల్లవోతుల అరవింద్, మహిళా మోర్చా సభ్యురాలు అర్చన తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

- కేజీబీవీ విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ

**టి మీడియా,ఏప్రిల్ 17,వెల్గటూర్:**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించు కున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని వెల్గటూర్ మండల కేంద్రంలో ని కేజీబీవీ, పాఠశాల ప్రత్యేక అధికారి మోకేన దీపా అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ పథకంలో భాగంగా, ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థినులకు నిర్వహిస్తున్న ప్రత్యేక వృత్తి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కుమ్మరిపల్లి కేజీబీవీ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థినులకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన, శిక్షణ కల్పించారు. ఇందులో భాగంగా:వీఎంకే కంప్యూటర్ శిక్షణ, కంప్యూటర్ ఆపరేటింగ్, ఐటీ నిర్వహణపై అవగాహన. ఆన్‌లైన్ సేవలు,సిటిజన్ లాగిన్ క్రియేషన్,వివిధ ప్రభుత్వ ధృవీకరణ




పత్రాల కోసం దరఖాస్తు చేసే విధానండిజిటల్ లావాదేవీలు, నగదు రహిత లావాదేవీలు,సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, ఆధార్ నమోదు ప్రక్రియ, ఇతర పత్రాల తయారీపై ప్రత్యక్ష అవగాహన.రైల్వే, బస్సు టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి దీపా మాట్లాడుతూ,ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణ విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు స్వయం ఉపాధి పొందేందుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడటంతో పాటు, విద్యార్థినులు ఆర్థికంగా స్థిరపడటానికి ఇది ఒక నిచ్చెనలా ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వొకేషనల్ ట్రైనర్ సంధ్య పర్యవేక్షించగా, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీసీ చదువుతున్న సిరి చందన మాట్లాడుతూ.. కంప్యూటర్ కీబోర్డ్ నిర్వహణ,ఐటీ అంశాల గురించి శిక్షణలో వివరించారు అని. మీ-సేవ ద్వారా వివిధ ప్రవేశిక పత్రాలు పొందడం, ఉన్నత చదువులకు దరఖాస్తు చేసుకోవడం నేర్చుకున్నామని సొంతంగా మీ-సేవ సిటిజన్ లాగిన్ కూడా క్రియేట్ చేసుకున్నామని. ఈ శిక్షణ మా భవిష్యత్తుకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోంది. అని తెలుపారు.

## వసతి గృహ సంక్షేమ అధికారుల సమావేశం

**టీ మీడియా, ఏప్రిల్ 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి డివిజన్ ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో వనపర్తి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ సహాయక అధికారిణి ఆర్. శ్వేత ఆధ్వర్యంలో వసతి గృహ సంక్షేమ అధికారుల నెలవారీ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనరేట్ సూచనల మేరకు నిర్వహిస్తున్న బిఎల్ఓ సమ్మర్ క్యాంప్ కు విద్య ఇతర కార్యకలాపాలలో నిరంతరం చురుకుగా పాల్గొనే విద్యార్థులను ఎంపిక చేసి పంపాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయడం పై దృష్టి సారించాలని హెల్త్ క్యాంపులు, పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు సంబంధించిన మినిట్స్, పేరెంట్స్ మీటింగ్ల నివేదికలు వంటి అన్ని రిపోర్టులను సమయానికి సమర్పించాలని సూచించారు. పోస్ట్మెట్రిక్ హాస్టల్ విద్యార్థులు అభ్యసిస్తున్న వివిధ కోర్సులు, వారు రాయబోయే పరీక్షల వివరాలు తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు హాస్టల్లో తమకు ఎదురవుతున్న పలు సమస్యలను డివిజన్ అధికారిణి దృష్టికి తీసుకువెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించారు.

## ఏసీబీ వలలో ఎక్సైజ్ సీఐ

**టీ మీడియా, ఏప్రిల్ 17, నిజామాబాద్ :**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు( ాజదీ ఎతీఖజూ) చేశారు. బిచ్కుందలోని అద్దె ఇంట్లో ఉంటున్న సీఐ బాధితుడి నుంచి రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కల్లు దుకాణం మరో గ్రామానికి తరలింపునకు అనుమతులు, కేసులు నమోదు చేయవద్దని కోరగా ప్రతిఫలంగా ఎక్సైజ్ సీఐ దీను సత్యనారాయణ లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సీఐ ఇంటిపై దాడి చేసి పట్టుకు న్నారు. అదేవిధంగా అతని వద్ద అదనంగా లభించిన రూ.45,670లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు వివరించారు. సీఐపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

## గురుకుల విద్యార్థులను వెంటనే ఇంటికి పంపాలి

- తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్

**టి మీడియా, ఏప్రిల్ 17ధర్మారం:**



రాష్ట్రంలో భానుడి భగభగలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా గురుకుల పాఠశాలల విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు సుంచు మల్లేశం విజ్ఞప్తి చేశారు. ప్రాణాంతకమైన ఎండల నేపథ్యంలో విద్యార్థులను ఈనెల 19వ తేదీనే సురక్షితంగా ఇంటికి పంపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పౌర రక్షణ విభాగం హెచ్చరికల ప్రకారం ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు ఎండలు విపరీతంగా ఉంటాయని, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావడం ప్రమాదకరమని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీజ నుండి 55లీజ వరకు నమోదయ్యే అవకాశం ఉందని, వడగాల్పుల వల్ల శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతుందన్న వార్తలు తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం గురుకులాల్లో 6 నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని మల్లేశం తెలిపారు. అయితే,ఈనెల 21న కంప్యూటర్ పరీక్ష నిర్వహించాలని గురుకుల సొసైటీ కార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ వల్ల విద్యార్థులు అదనంగా మరో నాలుగు రోజులు అక్కడే ఉండాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కేవలం ఒక పరీక్ష కోసం ఇంతటి ఎండల్లో పిల్లల ప్రాణాలను పణంగా పెట్టడం సరైంది కాదు. కంప్యూటర్ పరీక్షను వాయిదా వేయాలి లేదా రద్దు చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ విషయంలో వెంటనే స్పందించాలని సుంచు మల్లేశం కోరారు. గురుకులాల కార్యదర్శితో చర్చించి, ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకే విద్యార్థులను ఇళ్లకు పంపేలా కొత్త సర్క్యులర్ జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిల్లల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని పేరెంట్స్ అసోసియేషన్ కోరుతోంది.

## ఒక్క కేంద్రం- వేల ఎకరాల రైతులకు అన్యాయం"

- మందారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

**టీ మీడియా, ఏప్రిల్ 17, సింగరేణి(కారేపల్లి):**



సింగరేణి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కోసం ఒక్క కేంద్రం మాత్రమే ఏర్పాటు చేయడం రైతుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. మందారం గ్రామంలో ప్రారంభించిన ఈ కేంద్రం వల్ల చీమలపాడు, రేలకాయలపల్లి వంటి దూర ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో సుమారు 8 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతుండగా, కనీసం ఐదు కేంద్రాలు అవసరమని రైతులు అంటున్నారు. ఒకే కేంద్రానికి పరిమితం చేయడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం "రైతు ప్రభుత్వం" అని చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవానికి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# రాజధాని పరిధిలో పురుషుల కంటే మహిళలే ఎక్కువ

నిష్పత్తిలో మహిళలు ఉన్నారు. ఎస్సీల్లో సగటు 1026గా ఉంది.

1000 : 1095

**నగర జీవనంలో అతివల సారథ్యం**

పట్టణ ప్రాంతాల్లో సామాజిక మార్పు స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మూడు జిల్లాల గణాంకాలను పరిశీలిస్తే కుటుంబానికి మహిళలు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు ఈ లెక్కలు చెబుతున్నాయి. జీహెచ్ఎంసీలో 21.8 శాతం, రంగారెడ్డి జిల్లాలో 20.4శాతం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 18.9శాతం మంది మహిళలే ఇంటి యజమానులుగా ఉండటం అభినందనీయమైన విషయం. ఈ లెక్కన తెలంగాణవ్యాప్తంగా సగటు 23.9 శాతంగా ఉంది.

**నెలకు రూ.5 వేల సంపాదన**

మహానగరం హైదరాబాద్?లో నెలకు కేవలం రూ.5 వేలలోపు సంపాదనతో సగటున 9 శాతం మంది జీవనం కొనసాగిస్తున్నారు. ఇది రాష్ట్ర సగటు(12శాతం) కంటే తక్కువగా ఉంది. రంగారెడ్డి జిల్లాలో 9.3 శాతం, జీహెచ్ఎంసీలో 9.2 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 8.1 శాతం మంది ప్రజల వార్షిక ఆదాయం ఏడాదికి రూ.50 వేల లోపు మాత్రమే ఉంది.

**ఇంకా బావులు, చేతి పంపులు**

గ్రేటర్ హైదరాబాద్?లో 89 శాతం మందికి కుళాయిలు ఉండగా మేడ్చల్ జిల్లాలో 86.3 శాతం, రంగారెడ్డి జిల్లాలో 85.3 శాతంగా ఉంది. గ్రేటర్ పరిధిలో చేతిపంపులపై ఆధారపడిన వారు ఇప్పటికీ 3.3 శాతం, మేడ్చల్ జిల్లాలో 2 శాతం, రంగారెడ్డి జిల్లాలో 2.4.శాతం మంది ఉన్నారు.

**కులాంతర వివాహాల్లో టాప్**

రాష్ట్రంలోనే కులాంతర వివాహాల్లో అగ్రస్థానంలో జీహెచ్ఎంసీ ఉండగా తర్వాత స్థానాల్లో మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలు చోటు దక్కించుకున్నాయి. గ్రేటర్ పరిధిలో 14.3 శాతం కులాంతర వివాహాలు జరగ్గా, మేడ్చల్ జిల్లాలో 9.9.శాతం, రంగారెడ్డి జిల్లాలో 8.4 శాతంగా నమోదు అయ్యాయి.

**ముందస్తు వివాహాలు అధికం**

జీహెచ్ఎంసీలో ముందుస్తు వివాహాలు ఎక్కువగా ఉన్నాయి. 11.1 శాతం మంది పురుషులు పెళ్లి వయస్సు రాక ముందే వివాహాలు చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో 7 శాతం పురుషులు, 7.3 శాతం స్త్రీలు, మేడ్చల్‌లో పురుషులు 6.6శాతం, స్త్రీలు 6.8శాతం మేర చట్టబద్ధ వయసులోపే వివాహ జీవితంలోకి అడుగుపెట్టారు.

**వైద్యం కోసం, రుణమే శరణ్యం**

వైద్య చికిత్సల కోసం పేదలు రుణాలు తెచ్చి మరీ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఆరోగ్యశ్రీ లాంటి పథకాలున్నప్పటికీ ఏ మాత్రం ఊరట లేదు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో దాదాపు 11.5 శాతం మంది మెడికల్? పరంగా అప్పులు చేస్తున్నారు. నగరంలోని ఎస్సీ కేటగిరీ పేదలు దాదాపు 12.5 శాతం మంది అప్పుల కోసం అనధికార వడ్డీ వ్యాపారులనే ఆశ్రయిస్తున్నారు.

**గ్రేటర్‌లో అక్షరాస్యులు 90 శాతం**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు జిల్లాల్లో కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలిస్తే ఆరేళ్ల నుంచి 29 ఏళ్ల వారిలో చదువుకున్న వారు 90 శాతం మంది ఉన్నారు. ఇందులో జీహెచ్ఎంసీ పరిధిలో 84.7శాతం మంది ఉండగా, అత్యధికంగా మేడ్చల్ జిల్లాలో 90.4శాతం మంది విద్యావంతులున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో చదువుకున్న విద్యార్థుల్లో అత్యధికంగా ఇంగ్లీష్ మీడియం వారున్నారు. రెండో స్థానంలో తెలుగు, మూడో స్థానంలో ఉర్దూ మీడియం విద్యార్థులు ఉన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో తెలుగును మాతృ భాషగా మాట్లాడేవారు 53.10శాతంమంది ఉంటే, ఉర్దూ మాతృ భాషగా మాట్లాడేవారు 37.5 శాతం మంది. హిందీ మాతృ భాషగా మాట్లాడుతున్న వారు 6 శాతం ప్రజలు ఉన్నారు.